క్లుప్తంగా

డాక్టర్ దుట్టాను కలిసిన వల్లభనేని వంశీ



హనుమాన్‌జంక్షన్ రూరల్: గన్నవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ ఆ పార్టీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామ చంద్రరావును హనుమాన్‌జంక్షన్‌లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమాన్‌జంక్షన్‌కు విచ్చేసిన ఆయన డాక్టర్ దుట్టా కలిసి ఆశీస్సులు పొందారు. వీరి వెంట ఏపీ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి ఉన్నారు.

ప్రాంగణ ఎంపికలో 18 మందికి ఉద్యోగాలు

పెనమలూరు: గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 18 మందికి ఉద్యోగాలు వచ్చాయని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కడియాల రవి తెలిపారు. ఆయన శనివారం వివరాలు తెలుపుతూ బహుళజాతి సంస్థ జనరల్ ఎలక్ట్రిక్(జీఈ) ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విభాగంలో 105 మంది విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ చాటిన 18 మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఈ ఎంపికల్లో సంస్థ ప్రతినిధి జీపీ ప్రభు, కాలేజీ డైరెక్టర్ రవిప్రసాద్ పాల్గొన్నారు.

కొండపావులూరులో ఇంటింటా ప్రచారం



గన్నవరం రూరల్: మండలంలోని కొండపావులూరులో శనివారం సర్పంచ్ ఉప్పుగంటి పద్మజ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా జరిగింది. ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావుకు, ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. సూరెడ్డి మణిమ్మ, దొప్పల శ్రావణి, జోజిబాబు పాల్గొన్నారు.

ఓటు అనే ఆయుధంతో కూటమిని కూల్చేద్దాం

పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్

ఉయ్యూరు: ఓటు అనే ఆయుధంతో కూటమిని కూల్చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరుతూ ఉయ్యూరు సెంటరులో శనివారం బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా వీరమ్మతల్లి ఆలయం వరకూ భారీ ప్రదర్శన, బైక్ ర్యాలీ చేశారు. జోగి రమేష్ మాట్లాడుతూ మోసం అనే ఆయుధంతో ప్రజల్లోకి వస్తున్న ముగ్గురు మోసగాళ్లను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలన్నారు. 2014లో మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీలను గాలి కొదిలేసిన ఘనుడు, చేతకాని దద్దమ్మ చంద్రబాబు అన్నారు. మళ్లీ బొమ్మలు వేసుకుని దొంగ హామీలతో అధికారం చేపట్టేందుకు వస్తున్న మాయకూటమిని చిత్తుగా ఓడించాలన్నారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రజలకు సేవ చేసి పథకాలు అందించి ఓటు అడుగుతున్నామన్నారు. ఫ్యాన్ గుర్తుపైనే రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీకి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఉయ్యూరు సెంటరులో తనపై అసత్య ప్రచారం చేస్తున్న బోడె భాగోతం అందరికీ తెలిసిందేనన్నారు. తనపై కేసులు ఉన్నాయని, అయితే అవి ప్రజల మంచి కోసం పోరాటం చేస్తే నమోదయ్యాయని బోడె మాదిరిగా కాల్ మనీ, సెక్స్ రాకెట్, దొంగ పరీక్షలు, పేకాట క్లబ్బులు తనకు చేతకాదన్నారు. అలాంటి కేసులు ఏవీ తనపై లేవన్నారు. సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, ఎంపీపీ చీలి కల్పన, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం, మండల అధ్యక్షుడు దాసే రవి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసాబేగం, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు యలమంచిలి పూర్ణిమ పాల్గొన్నారు.



కానూరు ఎన్నికల ప్రచారంలో జోగి రమేష్



ఉయ్యూరులో జోగి రమేష్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

పెనమలూరులో..

పెనమలూరు: రానున్న ఐదేళ్ల ప్రజా సంక్షేమ పాలన అందాలంటే జగనన్నకు ఓటు వేసి తిరిగి సీఎంను చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం ఆయన తాడిగడప, కానూరులో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మట్లాడుతూ గత ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. బోడె ప్రసాద్ కుటుంబానికి కూడా రైతుభరోసా, పంటల బీమా జగనన్న ఇచ్చారని తెలిపారు. తాను పెనమలూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తనకు వ్యాపారాలు లేవని, కాల్‌మనీ సెక్స్ రాకెట్ వంటి అలవాట్లు లేవని తెలిపారు. కేడీఈసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, నాయకులు చలసాని స్మిత, అన్నే శ్రావణ్‌కుమార్, వేమూరి బాలకృష్ణ, చాంద్‌బాషా, లతీఫ్, సాబు, సిద్దిఖ్, తుమ్మల వరదీష్, పఠాన్‌అహ్మద్, కూనపరెడ్డి రమేష్, కాకి శ్రీనివాసరావు, శ్రీకాంత్‌రెడ్డి , మాణిక్యపల్లి శ్రీనివాసరావు, జిన్నా, వరప్రసాద్, ఖాదర్‌బాషా, కిషోర్ పాల్గొన్నారు.

సమరోత్సాహం

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

కంకిపాడు: సమరోత్సాహంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు కదం తొక్కాయి. పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కదిలారు. జయహో జగన్.. జై జోగి.. నినాదాలు పెనమలూరు నియోజకవర్గం అంతటా మారుమోగాయి. ప్రచారం చివరి రోజైన శనివారం వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉయ్యూరు ప్రధాన సెంటరు, కంకిపాడు బస్టాండు సెంటరు, తాడిగడప, కానూరు ప్రాంతాల్లో రోడ్‌షో, బహిరంగ సభలు నిర్వహించారు. సభలకు ఊరూవాడా కదిలివచ్చింది. బైక్ ర్యాలీ, రోడ్ షోలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంఘీభావం తెలిపారు. నియోజకవర్గంలోని ఉయ్యూరు, కంకిపాడు, తాడిగడప, కానూరు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఆశీర్వదించండి అంటూ జోగి ఆత్మీయ పలకరింపుతో జనం పూల వర్షం కురిపించి తమ అభిమానం, మద్దతు చాటారు.



రోడ్ షోలో కార్యకర్తలు, ప్రజలతో కరచాలనం చేస్తున్న జోగి రమేష్

కూటమి గుండెల్లో గుబులు

వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ చేపట్టిన ఎన్నికల ప్రచారం, రోడ్‌షో ఫుల్ సక్సెస్ అయింది. ఊరూవాడా కదిలివచ్చి సంఘీభావం తెలిపింది. బహిరంగ సభలకు ఊహించని రీతిలో జనం తరలివచ్చారు. ఇవన్నీ చూసిన కూటమి, ముఖ్యంగా టీడీపీ గుండె గుబేల్ మంటోంది. ఓ వైపు జనసేన, బీజేపీలోని రెండో వర్గం కలిసిరావటం లేదు. మరో వైపు స్వపక్షంలోనూ విపక్షం ఉండటంతో టీడీపీ నాయకులు ఆందోళనలో మునిగి గుటకలు మింగుతున్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి

ఉంగుటూరు: మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్‌కు మద్దతుగా నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థిగా వంశీమోహన్‌ను గెలిపించాలని కోరారు. అదేవిధంగా తేలప్రోలు, ఇందుపల్లి, ముక్కపాడు, వేమండ, ఉంగుటూరు, మానికొండ, పెద్ద అవుటపల్లిలో గ్రామ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



వేంపాడులో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

అట్టహాసంగా వంశీ ప్రచారం

రామవరప్పాడు: గన్నవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ ఎన్నికల ప్రచారం శనివారం విజయవాడరూరల్ మండలం నిడమానూరులో అట్టహాసంగా ముగిసింది. తొలుత గూడవల్లి మీదుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి నిడమానూరులో ముగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శీలం రంగారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చి వంశీమోహన్‌కు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాల్లో గన్నవరం నియోజకవర్గంలో పార్టీలు, కుల, మతాలకు అతీతంగా సేవలందించానన్నారు. పోలవరం రైతులకు సొంత ఖర్చుతో మోటార్లు అందించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అఖండ విజయం చేకూర్చారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గన్నవరం నియోజకవర్గంపై ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయడంతో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామన్నారు. సీఎం జగనన్న, ఎమ్మెల్యేగా తన నుంచి లబ్ధి పొంది ఉంటే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తమ విలువైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలం రంగారావు, వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు పరిమి సింధూర, గ్రామ కన్వీనర్ పరిమి వంశీ, జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, ఉపసర్పంచ్ అంకం రామకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్ జగన్‌కే ప్రజల మద్దతు

గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్

హనుమాన్‌జంక్షన్ రూరల్: సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాజకీయాలకతీతంగా ప్రజలు మద్దతు పలకాలని వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ కోరారు. బాపులపాడు మండలంలోని కానుమోలు, ఆరుగొలను, హనుమాన్‌నగర్ గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. తీన్‌మార్ డప్పు వాయిద్యాలు, పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, పూలవర్షం కురిపిస్తూ వంశీకి స్వాగతం పలికారు. వంశీతో పాటుగా ఏపీ ఆర్డీసీ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించారు. వంశీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గన్నవరం ఎమ్మెల్యే, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వై ఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, జేసీఎస్ మండల కన్వీనర్ శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని, ఎంపీపీ నగేష్ పాల్గొన్నారు.



హనుమాన్‌నగర్‌లో మహిళలతో మాట్లాడుతున్న వల్లభనేని వంశీ

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలి

గన్నవరం రూరల్: మండలంలోని జక్కులనెక్కలం గ్రామంలో శనివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావును, ఎమ్మె ల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ చిరంజీవి, మాజీ సర్పంచ్ రమేష్, పార్టీ నాయకుడు ప్రకాష్ ఆధ్వర్యంలో వంశీకి అపూర్వ స్వాగతం లభించింది.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



అల్లాపురంలో వంశీకి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



గన్నవరంలో ప్రచారం చేస్తున్న కరుణ, దమయతి

గన్నవరం: మండలంలోని అల్లాపురంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు మద్దతుగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ అనగాని రవి నేతృత్వంలో సర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్నబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి సింహాద్రిచంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. గన్నవరంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఏఎంసీ చైర్‌పర్సన్ తోట కరుణ, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, పార్టీ నాయకురాలు ఓలుపల్లి దమయంతి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేసి ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి వంశీమోహన్, సింహాద్రికి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. నాయకులు రాచేటి రూతుమ్మ, పలువురు ముస్లిం మైనార్టీ మహిళలు పాల్గొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ, ఫిషరీస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల సురేష్ ప్రచారంలో పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

అంబాపురం(విజయవాడరూరల్): సార్వత్రిక ఎన్నికలు ఈ నెల 13వ తేదీన జరగనున్న నేపథ్యంలో ప్రచారం చివరి రోజు వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరుతూ అంబాపురంలో ఆ పార్టీ నాయకులు శనివారం ర్యాలీ నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం దగ్గర నుంచి పాముల కాల్వ వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్, కోకన్వీనర్ తోడేటి బెంజిమెన్ పాల్గొన్నారు.



అంబాపురంలో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పి.నైనవరంలో గ్రామ పార్టీ కన్వీనర్ దావు వెంకటేశ్వరావు, సర్పంచ్ బట్టా చిన్నబ్బాయి పార్టీ కార్యకర్తలు గ్రామంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు.